# అల్లరి
ALLARI



## చెప్పుకోండి



- ఊరంతటికీ ఒక్కటే దుప్పటి?
  - ఆకాశం
- దేశదేశాలకు ఇద్దరే రాజులు?
  - సూర్యుడు, చంద్రుడు
- అందమైన వస్త్రంపై అన్నీ వడియాలే?
  - నక్షత్రాలు

## పెద్దల మాట



మన మీద మనకుండే నమ్మకం.. శత్రువును భయపెడుతుంది. మన మీద మనకుండే అపనమ్మకం.. శత్రువు బలాన్ని పెంచుతుంది.

**- చాణక్యుడు**

## టంగ్ ట్విస్టర్

The big bug bit the little beetle



## తేడాలు కనిపెట్టండి





**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## తెలివి

**ఒకపారి** గోపాల్ బంద్ ఏదో పనివడి గంగ అవుతల్కి వోవట్టిండు. గంగ దాట నీకి పడువ దప్ప ఇంకోటి ఉండది. ఈనె వొయ్యేటాళ్లకే పడువ నిండింది. అద్దు అద్దని ఎంత జెప్పినా.. గోపాల్ ఇనలే! అట్లిట్ల పడువెక్కి కూసున్నడు. గంగ నడిమిలకు వోంగనే.. బరువెక్కువై, పడువ కొద్దికొద్దిగ కిందికి దిగవట్టింది. పడువాయినె అందరితోని.. ''మీ దగ్గరున్న సామా న్లల్ల పనికిరానియుంటె గంగల ఎయ్యిండ్రి! బరువు తక్వ అయితది!'' అంట బతిమ్లా డిండు. అందరు మాలెస్క ముల్లెలు, మూటలు గంగల ఇడిశిండ్రు. గోపాల్ మాత్రం ఒక్క పుల్లనన్న ఇడువలే! సంచి నెత్తిమీన వెట్టుకొని కూసున్నడు. పడువాయినె.. ''ముల్లె నెత్తిమీద వెట్టుకున్నవు.. గంగల ఎయ్యకపోతివి!?'' అంట అడిగిండు. ''అన్నా! పడువకు బరువు గావ ద్దని.. ముల్లెను నా నెత్తిమీదే వెట్టుకున్న. ఆళ్లంతా ఆళ్ల ముల్లెలను పడువల వెట్టిండ్రాయె! గందుకే.. గంగల ఇడిశిండ్రు!'' అంట జెప్పిండు. గోపాల్ తెలివికి పడువల ఉన్నోళ్లందరూ తెల్ల మొకం ఏశిండ్రు.

... ✍ పత్తిపాక మోహన్



## మీకు తెలుసా?



'విత్తనం లేని పండు' అంటే ఠక్కున చెప్పే పేరు.. అరటి. అయితే, 'ఎదురు అరటి' లేదా 'అడవి అరటి' అనే ఓ రకమైన అరటి పండ్లలో నల్లటి పెద్ద గింజలు ఉంటాయి. తూర్పు దక్షిణాసియా, ఉత్తర ఆగ్నేయాసియా, దక్షిణ చైనాలో ఇవి ఎక్కువగా పండుతాయి. ఇవి పండటం కూడా విచిత్రంగానే పండుతాయి. గెలలో మామూలు అరటిలా కాకుండా.. ఎదురు దిశలో ఉంటాయివి.

## కనుక్కోండి

కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.



## పద్యం - భావం

**సరసము విరసము కొఱకే**
**పరిపూర్ణ సుఖంబు లధిక బాధల కొఱకే**
**పెరుగుట విరుగుట కొఱకే**
**ధర తగ్గుట హెచ్చు కొఱకె తథ్యము సుమతీ!**

**భావం :** మనసుకు ఆనందం కలిగించేలా మాట్లాడటం, చేష్టలు చేయడం.. ఇవన్నీ దుఃఖం కలగడానికే. పరిపూర్ణ సుఖం కలగడం అంటే.. ఎక్కువ కష్టాలు అనుభవించడానికే. వృద్ధి చెందడం అంటే.. క్షీణించడం కోసమే. ఒక వస్తువు ధర తక్కువకావడం అంటే.. పెరగడం కోసమే. ఇది వాస్తవం.